# తుళ్లూరు తిరుపతిస్వామిపై ప్రజల ప్రశంసలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని రూరల్ మండలం ఇటీవల కురిసిన వర్షాల కారణంగా తాళ్లపాలెం పంచాయతీలోని రామచంద్రపురం గ్రామం పొలాల్లోకి వెళ్లే డొంక.. వర్షాల ప్రభావం కారణంగా గండి పడింది. గ్రామంలో తమ పొలాల్లోకి వెళ్లేందుకు రైతులు ఇబ్బందులు పడడం.. ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న కావలి జనసేన అధ్యక్షులు తిరుపతిస్వామి సమాచారాన్ని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి చేరవేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు జనసేన కావలి రూరల్ అధ్యక్షులు తుళ్లూరు తిరుపతిస్వామి తన సొంత నిధులతో.. గండిని పూడ్చి రాకపోకలకు అంతరాయం లేకుండా, రైతులకు ఇబ్బందులు కలగకుండా సమస్యను పరిష్కరించారు. దీంతో రామచంద్రపురం గ్రామస్తులే కాకుండా రైతులు కూడా జనసేన నాయకుడు తిరుపతిస్వామిని అభినందించి ప్రశంసలు కురిపించారు.


నేటి దినపత్రిక

# సూర్య

18 వ వసంతంలోకి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం | 05 డిసెంబర్ 2024 | పేజీలు 8


హిందువులపై దాడిని

# ఖండిస్తూ ర్యాలీ






**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** బాంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడి.. హింసకాండపై నిరసన తెలియజేస్తూ.. బుధవారం నెల్లూరు నగరంలోని వీఆర్సీ మైదానం నుండి హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగింది. నగరంలోని పీఆర్‌సీ మైదానం నుండి ప్రదర్శనగా బయలుదేరిన హిందూ సంఘాలు గాంధీ బొమ్మ కనకమహాల్ ఏసీ సెంటర్ మీదుగా గాంధీ బొమ్మ వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది పల్నాటి రామదండు మాట్లాడుతూ.. బాంగ్లాదేశ్‌లో నివసిస్తున్న జరుగుతున్న అఘాయిత్యాలను ఖండించారు. ఇస్కాన్ సిటీ కార్యనిర్వాహకుడు రామకృష్ణ దాసుపై పెట్టిన అక్రమ కేసులను తక్షణం బంగ్లా ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లలితా మహేశ్వరి స్వామి పీఠాధిపతి మహేష్ స్వామి మాట్లాడుతూ..

-మిగతా 2లో

108, 104 సర్వీసుల నిర్వహణ అక్రమాలపై

# సీబీఐ విచారణ జరిపించాలి

టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** 108, 104 సర్వీస్‌ల నిర్వహణలో చోటు చేసుకున్న అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. నెల్లూరు టీడీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో సత్యం రామలింగరాజు, జీవీకే సంస్థలు 108 సర్వీసులను సమర్ధవంతంగా నిర్వహించి రోల్ మోడల్‌గా నిలిచాయన్నారు. 2019 లో 108, 104 అంబులెన్సుల బాధ్యతను జీవీకే నుంచి అరబిందో సంస్థ చేజిక్కించుకుందన్నారు. అరబిందో రంగంలోకి దిగినప్పటి నుంచి ప్రభుత్వం చెల్లించే నిర్వహణ ఖర్చులను అమాంతంగా రెట్టింపు చేశారన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో సేవా ధృక్పథంతో అందించాల్సిన సేవలను అరబిందో వ్యాపారమయం చేసేసిందన్నారు. సేవను వదిలేసి దోపిడీలోకి వెళ్లిపోయారన్నారు. 2019 వరకు ఒక్కో 108 అంబులెన్సుకు పాతదైనా, కొత్తదైనా నెలకు జీవీకేకి రూ.1.30 లక్షలు చెల్లిస్తుంటే, అరబిందో వచ్చిన తర్వాత పాత వాహనానికి రూ.2.28 లక్షలు, కొత్త వాహనానికి రూ.1.78 లక్షలకు పెంచారన్నారు. 104 అంబులెన్స్ నిర్వహణకు సంబంధించి అరబిందో సంస్థ రూ.175 కోట్లు అదనంగా వసూలు చేసిందని అధికారుల విచారణలో తేలిందన్నారు. ట్రస్టు పేరుతో 104, 108 అంబులెన్స్ బాధ్యతలను అరబిందో చేపట్టి సుమారు రూ.400 కోట్లు వరకు దోచేయడంతో పాటు ఎందరో అమాయకుల ప్రాణాలు బలితీసుకుందన్నారు. ప్రభుత్వం, అధికారులు ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుని కఠినచర్యలు చేపట్టాలన్నారు.

గ్రేవ్ కేసులపై

# ప్రత్యేక దృష్టి సారించాలి

- న్యాయశాఖ సమన్వయంతో బాధితులకు న్యాయం చేయండి
- నేర సమీక్షలో ఎస్పీ కృష్ణకాంత్



నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ : గ్రేవ్ కేసులపై సత్వర పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశించారు. పారదర్శకంగా దర్యాప్తు చేసి న్యాయశాఖతో సమన్వయం చేసుకుంటూ బాధితులకు న్యాయం చేయాలని చెప్పారు. బుధవారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో చోటు చేసుకున్న, పెండింగ్ గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలలో విచారణ గురించి సర్కిల్ వారీగా అధికారులతో ఎస్పీ సమీక్షించారు. మహిళలు, చిన్నారుల సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పదించాలని, పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలని ఆదేశాలు ఇచ్చారు. మిస్సింగ్ కేసుల ఛేధన, ఇతర తీవ్ర నేరాలకు పాల్పడే వారిని కట్టడి చేసే బాధ్యత డీఎస్పీలదేనన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలు

- 2లో

సందడి చేసిన సినీ నటి

# ప్రియాంక మోహన్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**


నెల్లూరు నగరంలో జేసీ మాల్ ఫ్యాషన్ ఫర్ ఆల్ నూతన షోరూమ్‌ను సినీ నటి ప్రియాంక మోహన్ చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సినీనటి ప్రియాం క మోహన్ మాట్లాడుతూ.. అబ్బుర పరిచే ప్రారంభోత్సవ ఆపర్లతో శారీస్, మెన్స్ వేర్, ఉమెన్స్ వేర్, కిడ్స్ వేర్ ఒకే చోట లభించే అవకాశం కల్పించిన జేసీ మాల్ అధినేతలకు ఈ సందర్భంగా కృతజ్ఞ తలు తెలియజేస్తూ.. సింహపురి మహిళలు, యువత జేసీ మాల్‌ను సందర్శించి ఆదరించాలన్నారు. జేసీ మాల్ ఫ్యాషన్ ఫర్ ఆల్ షోరూమ్ అధినేతలు మర్రి వెంకటరెడ్డి, జమున మాట్లాడుతూ.. నగరంలో ప్రారంభించబడిన జేసీ మాల్‌లో మగవలు నచ్చదగిన చీరలు, యువతకు నచ్చిన వివిధ రకాల ఫ్యాన్సీ డ్రెస్సెస్‌లతోపాటు సాంప్రదాయ వస్త్రాలు, అత్యాధునిక ఫ్యాషన్లతో కుటుంబ సమేతంగా నచ్చదగిన వస్త్ర ప్రపంచం జేసీ మాల్ అని, సింహపురి ప్రజలు చెప్పుకునే విధంగా అత్యాధునిక డిజైన్లతో, వందలాది వెరైటీలతో నూతన వస్త్రాలు లభిస్తాయని తెలిపారు. నమ్మకమైన నాణ్యమైన మెటీరియల్స్ రూ.99 నుండి ప్రారంభ ధరలు ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని సింహపురి ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.



మత్స్యకారుల సంక్షేమానికి

# కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి

2లో..



# పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యం

- బుచ్చి పాత మార్కెట్‌ను ఆధునీకరిస్తాం
- పందుల పెంపకందార్లకు శాశ్వత పునరావాసం కల్పిస్తాం
- బుచ్చిరెడ్డిపాలెం అభివృద్ధికి కృషి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డి పాలెం పట్టణంలోని బెజవాడ గోపాల్ రెడ్డి నగర్‌లో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సచివాలయం ప్రారంభోత్సం చేశారు. బుచ్చి నగర పంచాయతీకి సంబంధించిన జేసీబీ, ఫాగింగ్ మిషన్ ప్రారంభించారు. అనంతరం నగర పంచాయతీలో పనిచేసే 117 మంది పారిశుధ్య కార్మికులకు యూనిఫామ్స్‌తో పాటు శానిటేషన్ హెల్త్ కిట్ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. తమ ఆరోగ్యాలను పణంగా మన ఆరోగ్యాన్ని పరిరక్షించే పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యమన్నారు. నిత్యం అపరిశుభ్ర వాతావరణంలో పని చేసే పారిశుధ్య కార్మికులు తమ ఆరోగ్య పరిరక్షణలో శ్రద్ధ తీసుకోవాలని కోరారు. దుర్వాసన భరిస్తూ మనం వీధుల్లో పడేసే చెత్తా చెదారమంతా ఎత్తి ఊరికి దూరంగా పారేసే పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వపరంగా పారిశుధ్య కార్మికులకు అందాల్సిన సౌకర్యాల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని శానిటేషన్ వర్కర్స్ సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో స్థానిక కౌన్సిలర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ప్రజలచే ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని హితవు పలికారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డి నగర పంచాయితీ కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, కౌన్సిలర్లు పుట్టా లక్ష్మమ్మ, షాహుల్, హాజరత్తయ్య, తాళ్ల వైష్ణవి, అత్తిపల్లి శివ టిడిపి అర్బన్ మరియు రూరల్ మండల అధ్యక్షులు ఎంవి శేషయ్య, బత్తుల హరికృష్ణ, మండల టీడీపీ నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, శివ రామకృష్ణారెడ్డి, వింజం రమేష్, వింజం రామా నాయుడు, తాళ్ల నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

## హిందువులపై దాడిని ఖండిస్తూ ర్యాలీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచంలోనే అత్యంత పేరుగాంచిన ఇస్కాన్ సంస్థకు చెందిన కృష్ణదాస్ పట్ల బాంగ్లాదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు మానవ హక్కులను హరిస్తోందని ఆయన విమర్శించారు. ఈ ప్రదర్శనలో విశ్వహిందూ పరిషత్, బీజేపీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ హిందూ బంధువులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# మత్స్యకారుల సంక్షేమానికి కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమానికి కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వివరించాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. లోక్‌సభలో ఆయన ఈ మేరకు మత్స్యకారుల సంక్షేమానికి సంబంధించి పలు ప్రశ్నలు వేశారు. ఆంధ్రప్రదేశ్‌లో మత్స్యకారుల నైపుణ్యాభివృద్ధికి, శిక్షణ అందించడానికి ప్రభుత్వం ఏదైనా పథకాలను అమలు చేస్తుందా ? అని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్లో బీమా ప్రయోజనాలను పొందిన మత్స్యకారుల వివరాలు తెలియజేయాలన్నారు. వారి కోసం అమలు చేస్తున్న ప్రాజెక్టులపై వివరాలు ఆరా తీశారు.



ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర ఫిషరీస్, పశుసంవర్ధకం, పాడి పరిశ్రమల శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన వివరాల ప్రకారం రాష్ట్రంలో 15,46,004 మంది, నెల్లూరు జిల్లాలో 1,81,222 మంది మత్స్యకారులు ఉన్నారన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద నైపుణ్యాభివృద్ధి, శిక్షణలు, అవగాహన పెంపొందించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అలాగే మత్స్యకారులు, మత్స్య కార్మికులు, చేపల విక్రేతలు, వ్యవస్థాపకులు, అధికారులు, మత్స్య సహకార సంఘాలు, సభ్యులకు ప్రత్యేక ఎక్స్ పోజర్ సందర్శనల ద్వారా ప్రత్యేక దృష్టి పెడుతుందన్నారు. ఫిషరీస్ శాఖ, ఫిషరీస్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ పీఎంఎంఎస్‌వై కింద మత్స్యకారులు, చేపల పెంపకందారులకు ప్రమాద బీమా కవరేజీని అందిస్తుందని, ఇందులో బీమా ప్రీమియం మొత్తాన్ని కేంద్ర, రాష్ట్రాలు భరిస్తాయన్నారు. లబ్ధిదారుని నుంచి ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. దీని కింద మరణం లేదా శాశ్వత వైకల్యం ఏర్పడితే రూ.5 లక్షలు, పాక్షిక వైకల్యం ఏర్పడితే రూ.2.50 లక్షలు అందుతాయన్నారు. ఒకవేళ ప్రమాదం జరిగి ఆసుపత్రిలో చేరితే ఖర్చుల కింద రూ. 25 వేలు అందజేస్తున్నామని చెప్పారు. 2021-22 నుండి 2023-24 వరకు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2024-25) 1 కోటి 32 లక్షల మంది లబ్ధి పొందారన్నారు. ఇక గ్రూప్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ స్కీం (జీఏఐఎస్)లో చేరేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుముఖంగా లేదన్నారు.

ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ఫ్లాగ్ షిప్ పథకం కింద వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం అమలుకు 2020-21 నుండి 2024-25 వరకు రూ.3490 కోట్ల ఆర్థిక కేటాయింపు జరిగిందన్నారు. ఇందులో ఫిషింగ్ హార్బర్ల ఆధునికీకరణ, ఫిషింగ్ హార్బర్ నిర్వహణ డ్రెడ్జింగ్, ఫిషింగ్ హార్బర్, ఫిష్ ల్యాండింగ్ సెంటర్ అభివృద్ధి ఉన్నాయన్నారు. అలాగే మత్స్య మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో నిధులు ఖర్చు చేస్తాయని పేర్కొన్నారు. అలాగే పీఎంఎంఎస్‌వై కింద 58 ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెం టర్లు, డ్రెడ్జింగ్ ప్రాజెక్టులకు మొత్తం రూ.3184.27 కోట్లలో కేంద్ర వాటాగా రూ.1771.87 కోట్లు మంజూరు చేశామన్నారు. మంజూరైన ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని వివరించారు.

## గ్రేవ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి




(మొదటి పేజీ తరువాయి)

సైబర్ మోసాలు, చోరీలు, మత్తు పదార్థాల నివారణపై దృష్టి పెట్టాలన్నారు. పీజీ ఆర్ఎస్ పిటీషన్లను అధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలన్నారు. 14న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా దృష్టి సారించాలన్నారు. రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారు నడవడిక సరిగా లేక మళ్ళీ నేరాలకు పాల్పడుతుంటే, అటువంటి వారిపై షీట్స్ ఓపెన్ చేయాలన్నారు. గ్రామ సందర్శనలు, పల్లె నిద్ర కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. ప్రధాన కూడళ్ళు, వ్యాపార సముదాయాల వద్ద తప్పక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి. విజబుల్ పోలీసింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఈవ్ టీజింగ్, బహిరంగ మద్యపానంపై దృష్టి పెడితే దాదాపు నేరాలు నియంత్రించవచ్చునన్నారు. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా ఛేధించి, రికవరీ శాతాన్ని పెంచాలన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సౌజన్య, అడిషనల్ ఎస్పీ ఏఆర్ మునిరాజ, డీఎస్పీలు శ్రీనివాసులు రెడ్డి, ఘట్టమనేని శ్రీనివాసరావు, రామారావు, స్పెషల్ బ్రాంచ్ సీఐలు శ్రీనివాసులు రెడ్డి, వెంకటేశ్వరరావు, నెల్లూరు నగర, రూరల్, కావలి, ఆత్మకూరు, కందుకూరు సీఐలు గంగాధర్ రావు, మంగారావ్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

### అక్రమ లేఅవుట్లపై

# తక్షణ చర్యలు తీసుకోండి

- ఇరిగేషన్ కాలువల ఆక్రమిస్తే సహించను
- 15 ఆర్థిక సంఘ నిధులు అభివృద్ధి పనులకే వినియోగించండి
- ఎలక్ట్రిక్ పోల్స్‌కు ఫ్లెక్సీలు కట్టకుండా నియంత్రించండి
- కౌన్సిల్ మీట్‌లో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** అక్రమ లే అవుట్లు వేసే రియల్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ఎక్స్ అఫీషియా హెూదాలో బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ సర్వ సభ్య సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపక్ష వైసీపీ కౌన్సిలర్లు లేవనెత్తిన అభ్యంతరాలపై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్పందిస్తూ.. కౌన్సిల్ సమావేశాల సందర్భంగా అజెండా కాపీతో పాటు అభివృద్ధి పనుల ఎస్టిమేషన్ వివరాల సభ్యులకు అందచేయాలని ఆమె కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డిని ఆదేశించారు. బుచ్చిరెడ్డి పాలెం నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశాలలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. నిబంధనలను అతిక్రమించి వేసే లేఅవుట్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరిగేషన్ కాలువలు ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎలక్ట్రిక్ పోల్స్‌కు ఫ్లెక్సీలు కట్టడం వల్ల యాక్సిడెంట్లు జరుగుతున్నాయని పోల్స్‌కు ఫ్లెక్సీలు కట్టకుండా నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులలో అవినీతిని ఉపేక్షించబోమన్నారు. అభివృద్ధి పనులకు ఉద్దేశించిన 15వ ఆర్థిక సంఘం నిధులను అభివృద్ధి పనులకే వినియోగించాలన్నారు. ప్రజారోగ్యం, అభివృద్ధిపై దృష్టి సారించాలని బుచ్చి నగర పంచాయతీ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హితోపదేశం చేశారు.

# కందమూరు, ములుముడి గ్రామాలలో పొలం పిలుస్తోంది



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం కందమూరు, ములుముడి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.శ్రీనివాసులు రైతులతో మాట్లాడుతూ.. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా పంట బీమా చేసుకోవాలని, బీమా నమోదు చేసుకోవడానికి ఆఖరు తేదీ 2024 డిసెంబర్ 31 కావున సమీపంలోని రైతు సేవా కేంద్రాన్ని లేదా కామన్ సర్వీస్ సెంటర్ ను సంప్రదించి ఒక ఎకరం వరి పంటకు 168/- రూపాయలు ప్రీమియం చెల్లించి పంట బీమా చేసుకున్నట్లయితే 42000/- రూపాయలు బీమా సౌకర్యం కల్పించబడునని తెలియజేశారు. బ్యాంకు నందు పంట రుణాలు తీసుకునే రైతులు బ్యాంకులోనే పంట బీమా చేయబడుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయాధికారి ఎస్.వి నాగమోహన్ మాట్లాడుతూ.. విచక్షణ రహితంగా రసాయన ఎరువులు వాడడం వలన పంట ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా సాగు ఖర్చు పెరుగుతుందని కావున సిఫార్సు చేసిన మోతాదులోనే రసాయన ఎరువులు వాడాలని తెలియజేశారు. వరిలో సూక్ష్మ దాతు లోపాలను గురించి వివరిస్తూ జింకు లోప నివారణ గురించి రైతులకు వివరించినారు. ఈ కార్యక్రమంలో ములముడి గ్రామ సర్పంచ్ కుండా కరుణాకర్, కందమూరు వ్యవసాయ సహాయకులు రమేష్ గాంధీ, అనూష, స్థానిక ప్రజా ప్రతినిధులు చిన్న పెంచలనాయుడు, స్థానిక నాయకులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే కాకర్ల ధ్యేయం : మన్నేటి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వెనుకబడిన ఉదయగిరి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చర్యలు చేపడుతున్నట్లు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి పేర్కొన్నారు. బుధవారం రూ.9 కోట్లతో జరుగుతున్న ఉదయగిరి ఆనకట్ట సుందరీకరణ పనులను టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. ఆనకట్ట సుందరీకరణ పనులు పూర్తయితే ఎంతో అహ్లాదకరంగా ఉంటుందన్నారు. ఇతర రాష్ట్రాల్లో తక్కువ వ్యయంతో అందంగా చేపట్టిన ట్యాం క్బండ్ ఆధునికీకరణ పనులు సత్ఫలితాలు ఇచ్చాయన్నారు. ఆ పనుల వివరాలను ఇప్పటికే జలవనరుల శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలనన్నారు. ట్యాంక్బండ్ ఆధునికీకరణతోపాటు మరో ఐలాండ్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. మురుగునీరు, వ్యర్థాలు ఆనకట్టలోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే తన సొం త నిధులతో ట్యాంక బండ్ సుందరీకరణకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

# కావలి మందాటి చెరువుని వాకింగ్ ట్రాక్‌గా మారుస్తాం

## మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం ఎన్డీఏ కూటమి గెలిచిన అనతి కాలంలోనే కావలి నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు బుధవారం కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ తన కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ వివరించారు. పట్టణం ముసునూరు బృందావన కాలనీ రోడ్డులో ఉన్న మందాటి చెరువును వాకింగ్ చేయు వారికి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మందాటి చెరువును వాకింగ్ ట్రాక్ గా మార్చపోతున్నట్లు ఈ మందాడి చెరువు అభివృద్ధికి వాకింగ్ ట్రాక్‌కు 64 లక్షల రూపాయల నిధులు కూడా మంజూరు అయ్యాయని, వాకింగ్ ట్రాకు ఇరువైపులా నీరు నిల్వ లేకుండా ప్రజలకు ఎక్కడ అసౌకర్యం కలగకుండా గ్రీన్ గ్రాస్‌తో మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రజలు వాకింగ్ చేసుకునే విధంగా ఒక ప్రణాళిక బద్దంగా ఈ ట్రాక్ను నిర్మిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. అలాగే రాబోయే తరం వారికి మనం ఏ విధంగా ఉండాలి మనం వారికి ఏమి ఇచ్చాము అనేది కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పొల్యూషన్ లేకుండా ఉండాలనే లక్ష్యముతో నిర్మిస్తున్న ఈ వాకింగ్ ట్రాక్ అతి త్వరలోనే ప్రతిపాదనలు పంపి ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.



## నీట మునిగిన వరి నాట్లు

**అనుమసముద్రంపేట, మేనేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలో గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు వంకలు ప్రవహిస్తున్నాయి. మండలంలోని చిరమణ గ్రామంలో సుమారు 50 ఎకరాలు మేర వరి నాట్లు వర్షాల కారణంగా నీట మునిగాయి. దాంతో రైతులు తీవ్రంగా నష్టం వాటిలిందని వాపోతున్నారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు సమాచారం దాంతో విఆర్ఓ వ్యవసాయ శాఖ సిబ్బంది నీట మునిగిన వరి నాట్లను పరిశీలించి నష్టపోయిన రైతుల వివరాలను నమోదు చేసి అధికారులకు నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు. తాము తీవ్రంగా నష్టపోయామని ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

## ఓటు హక్కు కల్పించాలని వినతి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** జరగనున్న సాగునీటి సంఘాల ఎన్నిలకు అర్హులైన ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని రైతు సంఘం నాయకులు కాకు వెం కటయ్య బుధవారం జలవనరుల శాఖ డీఈ చంద్రమౌళికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండగానిపల్లి పంచాయతీ లింగాలచెరువు ఆయకట్టు పరిధిలో అర్హత కలిగిన పలువురు రైతులకు ఓటర్ల జాబితాలో పేర్లు లేవన్నారు. రైతులకు ఏలాంటి సమాచారం లేకుండా ఓటర్ల జాబితా ప్రకటించారని, అధికారులు ప్రకటించిన ఓటర్ల జాబితాలో చనిపోయిన, అనర్హుల పేర్లు అధికంగా ఉన్నాయన్నారు. సాగులో ఉండే పొలాలు ఉండే రైతులకు ఓటు హక్కు కల్పించాలని కోరారు. అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించాలి. సాగునీటి సంఘాల ఎన్నికల జరగనున్న దృష్ట్యా ఆయకట్టు పరిధిలోని ఆర్హులైన ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి జలనవరుల శాఖ డీఈ చంద్రమౌళికి విన్నవించారు. జాబితాలో చనిపోయిన. ఆనర్హుల పేర్లు ఉన్నాయని. వాటిని తొలగించి అర్హులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయమ్మ, రైతులు దేవసాని సుధాకర్రెడ్డి, కల్లూరి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్చి నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పక్కాగృహాలు మంజూరైన లబ్దిదారులు 2025 మార్చి నాటికి తమ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని గృహా నిర్మాణ శాఖ ఈఈ దయాకర్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కొండాయపాళెం పంచాయతీ గంగిరెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న లేఅవుట్ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. నెల్లూరు, ఆత్మకూరు డివిజన్ల పరిధిలోని 22 మండలాల్లో ప్రస్తుతం 39,045 ఇళ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. వారంతా వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి పూర్తి చేస్తే ప్రభుత్వ రాలు తీ లభించడంతోపాటు నూరు శాతం బిల్లుల మంజూరుకు చర్యలు చేపడతామన్నారు. గడువులోపు నిర్మాణం చేయని లబ్దిదారుల ఇళ్లను రద్దు చేయడం జరుగుతుందన్నారు. నూతన పక్కాగృహాల మంజూరుకు సంబంధించి ప్రభుత్వం జనవరిలో విధివిధానాలు మంజూరు చేసే అవకాశముందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రామకృష్ణ వర్కు ఇనస్పెక్టర్ హర్షవర్ధన్ రె డ్డి, ఇంజనీరింగ్ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిందితుని కోసం ముమ్మర గాలింపు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** భార్యను కత్తితో పొడిచి దారుణంగా హత్య చేసిన మస్తాన్ కోసం పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు. మంగళవారం రాత్రి కావలి మార్గంలోని ఎస్టీ కాలనీలో మస్తాన్ అనే వ్యక్తి తన భార్య ఇందిరను విచక్షణా రహితంగా కత్తితో పొడిచి హత్య చేసి పరారైన విషయం తెలిసిందే. కాగా పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పరారీలో ఉన్న మస్తాన్ కోసం ముమ్మర గాలింపు చేపడుతున్నారు.

## 15.5 అడుగులకు చేరిన నీటిమట్టం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం జలాశయం నీటిమట్టం 15.5 అడుగ లకు చేరినట్లు జలవనరుల శాఖ డీఈ కె.చంద్రమౌళి పేర్కొన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పైతట్టు ప్రాంతాల నుంచి 380 క్యూసెక్కుల వరద ప్రవాహం జలాశయానికి వస్తున్నట్లు ఆయన తెలిపారు.


## చేపల చెరువు బహిరంగ వేలం

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రూరల్ మండలం, ములుముడి గ్రామ పంచాయతీలోని సిద్ది చేరువులో చేపలు పట్టుకోనుటకు లీజు హక్కునకు 1434వ ఫసలీకి సంబందించి తేది 12-12-2024 గురువారం ఉదయం 11.00 గంటలకు పంచాయతీ కార్యాలయం నందు బహిరంగ వేలం నిర్వహించబడును. ఇందులో పాల్గొనదలచిన వారు పంచాయతీ నిర్ణయించిన ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనవలెను. తదుపరి సమాచారం కోసం పంచాయతీ కార్యదర్శి పని వేళల్లో సంప్రదించగలరు.

**కుండా కరుణాకర్**
సర్పంచ్, ములుముడి గ్రామ పంచాయతి.
సెల్: 9398932920

**వి.శివ కుమార్**
కార్యదర్శి, ములుముడి గ్రామ పంచాయతి.
సెల్: 9704252164

# కలయిక కళ్యాణ మండపంపై అధికారుల అద్దె ప్రేమ

- నిబంధనలను తుంగలో తొక్కిన భవన యజమానులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణం, చుట్టుపక్కల ప్రాంతాలలో పుట్టగొడుగుల కళ్యాణ మండపాలకు నియమ నిబంధనలు పాటించిన అవసరం లేదు ఎందుకంటే అధికారులు తమ చేతివాటాన్ని చూపడం అధిక మొత్తంలో యజమానుల దగ్గర లక్షల్లో లంచాలు వసూలు చేయడం డబ్బుంది కదా అని భువన యజమానులు కూడా ఎవరు ఎటు పోతే మాకేం మాకు మండ పానికి కావలసిన అనుమతులు ఇస్తారు కదా అనే ఆలోచనతో యజ మానులు కూడా ఉంటున్నారు. కావలి ట్రంకు రోడ్డు కూతవేటు సమీపంలో ప్రసిద్ధి చెందిన సాయిబాబా దేవాలయం దగ్గర నియమించారు. గురువారం అయితే కావలి పట్టణ ప్రజలు సుమారు వేల సంఖ్యలో ఆ గుడి దగ్గర హాజరవుతారు. బిచ్చగాళ్ళ దగ్గర నుంచి ఒక గురువారం ఆ ప్రాంతంలో ఇసుకేసే రాలనంత జనాలు గుడి దగ్గరకు వస్తూ పోతుంటారు. అయితే అక్కడ ఒక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ అధికారులకు అధికారులు నిబంధనలకు విరుద్ధంగా కావలి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా భవనం నిర్మాణం జరుగుతుంటే విద్యుత్ అధికా రులు, కావలి టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారు. శుభకార్యం జరిగినప్పుడు అక్కడ ప్రాంతాల్లో గమనిస్తే కళ్యాణ మండపానికి వచ్చిన అతిథులు ప్రతి ఒక్కరు కూడా రోడ్డుమీద తమ వాహనాలను పార్కింగ్ చేసి కళ్యాణ మండపంలో కార్యక్రమం ముగించుకొని వెళ్లేంత వరకు అక్కడి ప్రజలు అనేక విధాలుగా ఇబ్బందులు పడుతూ కొంతమంది. అయితే నోటికొచ్చినట్టు అధికారులను మాట్లాడుకోవడం ఉండడం విశేషం. విద్యుత్ అధికారులు ఏర్పాటుచేసిన ట్రాన్స్‌ఫార్మర్ అక్కడ రేపు ఏదైనా జరగరాని ఇబ్బంది జరిగితే కొన్ని వందల మంది ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, వీనికి బాధ్యత ఎవరు వహిస్తారు అని విశ్లేష కులు అంచనా. ప్రజలు, ప్రజా సంఘాలు పలుమార్లు హెచ్చరికలు చేసినప్పటికీ, అధికారులు మాత్రం చలనం లేకపోవడం వక్కింత ఆశ్చర్యా నికి గురి చేస్తుండడం విశేషం. ఒక ప్రక్క కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి రాబోవు తరాన్ని గురించి ఆలోచించి పట్టణాన్ని అన్ని విధాల అభి వృద్ధి పదంలో నడిపించేందుకు కావలి నియోజకవర్గంలో సౌకర్యవంతమైన అవకాశాన్ని అందించి ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్న కావలి ఎమ్మెల్యేకు ఇటువంటి భవన యజ మానుల, అధికారుల వలన ప్రజలలో వ్యతిరేకత ఎదురవుతుండడం విశేషం. అధికారులపై ఉన్న ఇలాంటి చిన్న విషయాలలో సన్నగిల్లి పోతుం దని తమ ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. కళ్యాణ మండపం నిర్మాణంలో ఉన్న లోపాలను, పొరపాట్లను మున్సిపల్ రీజనల్ జాయింట్, కావలి టౌన్ ప్లానింగ్ అధికారులు మున్సిపల్ కమిషనర్ అలాగే విద్యుత్ శాఖకు సంబం ధించిన సీనియర్ ఇంజనీర్లు కావలి డివిజనల్ ఇంజనీర్లు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను సమగ్రంగా విచారించి ఎక్కడ లోపాలు, పొరపాట్లు జరిగాయో.. అధికారుల యొక్క అసమర్థ అయితే అధికారులపై చర్య తీసుకోవాలని, అలాగే కళ్యాణ మండప నిర్వాహకుల వలన పొరపాటు జరిగితే వారిపై భారీ జరిమానాలు విధించాలని, గుడికి వస్తున్న భక్తులు కూడా తమ మనోభావాన్ని వ్యక్తపరుస్తూ కోరుచున్నారు.

# ప్రతి రైతు పంట భీమా నమోదును చేసుకోవాలి



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** రబీ సీజన్లో సాగు చేస్తున్న ప్రతి పంటకు ఈ-పంట నమోదు ప్రతి రైతు నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి రవికుమార్ సూచించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రవికుమార్ మాట్లాడుతూ.. రబీ సీజన్లో సాగు చేస్తున్న పంటలకు ప్రకృతి వైపరీత్యాల వలన సంభవించే నష్టాలకు ప్రభుత్వ సహకారము ఉంటుందని తెలిపారు. శనగ, మినుము, పెసర, వేరుశెనగ పంటల రైతులు ఈ-పంట నమోదు అనంతరం మీ పరిధిలో ఉన్న వ్యవసాయ శాఖ సహాయకుని దగ్గరికి వెళ్లి పంట సాగు పత్రాన్ని తీసుకొని మీసేవ కేంద్రంలో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పంటల బీమా పథకం కొరకు ప్రీమియం నగదు చెల్లించి ఈనెల 15వ తేదీ లోపు నమోదు నమోదు చేసుకోవాలని, వరి పంట సాగు చేస్తున్న రైతులు ఈనెల 31వ తేదీ లోపు పంట బీమా నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఒక ఎకరాకు శనగ పంటకు 56 రూపాయలు, మినుము పంటకు 38 రూపాయలు, పెసర పంటకు 36 రూపాయలు, వేరుశనగ పంటకు 60 రూపాయలు, వరి పంటకు 168 రూపాయలు చొప్పున ప్రీమియం చెల్లించిన రైతులకు పంట నష్టం వాటిల్లి నట్లయితే ఒక ఎకరాకు శనగకు రూ.28వేలు, మినుముకు రూ.19వేలు, పెసరకు రూ.18వేలు, వేరుశనగకు రూ.30వేలు, వరికి రూ.42వేలు భీమా నగదు వస్తుందని రైతులు ముందు జాగ్రత్తగా ఈ-పంటతో పాటు పంటల భీమా నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

# ఘనంగా వికలాంగుల దినోత్సవం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మెప్మా ప్రతినిధుల ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించగా ముఖ్యఅతిధిగా కమీషనర్ సి.గంగాప్రసాద్ పాల్గొన్నారు. పలువురు వికలాంగులను శాలువాలు, పుష్పగుచ్చాలతో కమీషనర్ గంగాప్రజాద్, మెప్మా టిఎంసి మాధవిలు ఘనంగా సన్మానించారు. వికలాంగుల దినోత్సవం మంగళవారంకాగా నెల్లూరులో జిల్లాకలెక్టర్ కార్యాలయంలో వికలాంగులదినోత్సవ కార్యక్రమం






జరిగినందున ఆత్మకూరులో బుధవారం నిర్వహిస్తున్నామని కమీషనర్ పేర్కొన్నారు. ఆత్మకూరులో వికలాంగులకు 17 స్వయం సహాయక సంఘాలున్నాయని వారికి స్వయం ఉపాధికోసం రుణసౌకర్యం కల్పిస్తున్నామని కమీషనర్ పేర్కొన్నారు. ప్రభుత్వం ద్వారా కూడా వారికి సాయమందిస్తూ వారంతా ఆర్థికంగా అభివృద్ధిచెందేలా కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. వికలాంగులకు ప్రాధాన్యతాక్రమంలో రుణసౌకర్యం కల్పిస్తూ వారు స్వయం ఉపాధిపొందేలా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని మెప్మా టిఎంసి మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్‌పిలు, స్వయంసహాయకసంఘాల సభ్యులు, పలువురు వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు పంట బీమాను చేయించుకోవాలి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** పంట రుణాలను తీసుకొని ప్రతి రైతు పంట బీమాను చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య అన్నారు. మండలంలోని ఊటుకూరు పెదపాలెం గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంట రుణాలు తీసుకొని ప్రతి రైతు పంట బీమా చేయించుకోవడం వల్ల ఉపయోగం ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వరి పంటకు 168 రూపాయలు చెల్లించి వేమా చేయించుకోవాలని ఈ అవకాశం డిసెంబర్ 31వ తేదీ వరకు ఉందని తెలిపారు. అలాగే వేరుశనగ పంట సాగు రైతులు పంట బీమా కొరకు 60 రూపాయలు చెల్లించి చేయించుకోవాలని ఇందు కొరకు డిసెంబర్ 15వ తేదీ నాటికి చివరి తేదీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణ పనులు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిష నర్ సూర్యతేజ ఆదేశాల మేరకు కార్పొరేషన్ పరిధిలోని 54 డివిజన్ వెంకటేశ్వరపురం టిడ్కో గృహ సముదాయాల వద్ద పారిశుధ్య నిర్వహణ పనులను నిర్వహిస్తున్నారు. సోమవారం నుంచి క్రమం తప్పకుండా 15 రోజులపాటు జరగనున్న స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ప్రతిరోజు 30 మంది కార్మికులు గృహ సముదాయాల పరిసరాలలోని పిచ్చి మొక్కలను తొలగించి, ఏపుగా పెరిగిన గడ్డిని తొలగించి ప్రాంగణాలను శుభ్రం చేస్తున్నారు. స్థానిక ప్రజలకు కీటకాల నుంచి సంరక్షణతోపాటు పరిస రాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి డాక్టర్ చైతన్య తెలిపారు.

## 7వ మెగా టీచర్స్ అండ్ పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రమైన మండల ప్రజా పరిషత్‌లో మెగా తల్లిదండ్రులకు, టీచర్లకు రాష్ట్రవ్యాప్తంగా మీటింగ్ డిసెంబర్ 7వ తేదీన జరుగుతుందని మండలంలోని ఆయా ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలను కూడా 6వ తేదీనే శుభ్ర పరచ ఉంచాలని డిసెంబర్ ఏడో తారీఖున ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు మీటింగ్ జరుగుతుందని పాఠశాల యందు మధ్యాహ్నం భోజనం పథకాన్ని తనిఖీ చేసి తల్లిదండ్రులు పాఠశాల యందు భోజనాలు చేస్తారని పాఠశాల పరిశుభ్రత గురించి చర్చిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎంపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి, పిల్లల తల్లిదండ్రులు, టీచర్లు పాల్గొంటారు. అలాగే సైదాపురం మండలలోని గ్రామ సచివాలయ సిబ్బంది పంచాయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొంటారని సైదాపురం మండల ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తెలిపారు.

# పురపాలక పాఠశాలలో భారతీయ నౌకాదళ దినోత్సవం




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో బుధవారం వెంగళరావు నగర్‌లో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాలలో 10 ఆంధ్ర నావల్ యూనిట్ ఆధ్వర్యంలో భారతీయ నౌకాదళ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవ కార్యక్రమానికికు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్ మాట్లాడుతూ.. నౌకాదళ విస్తరణ, వారి ప్రాముఖ్యతను గురించి, ఓడరేవులు వాటి పనితీరు, యుద్ధ సమయాలలో దేశ రక్షణకు ఉపయోగపడే విధానం గురించి క్షుణ్ణంగా విద్యార్థులకు వివరించారు. ముఖ్య వక్తగా హాజరైన పాఠశాల జీవశాస్త్ర అధ్యాపకులు కేఎస్‌కే అంజాద్ ఆలీ మాట్లాడుతూ.. నౌకాదళ సిబ్బంది ప్రభుత్వం వారిని ఎలా నియమిస్తారు. దేశం కోసం వాళ్ళు చేసే సాహసోపేత నిర్ణయాలు, వాళ్ళు కుటుంబాలకు దూరంగా ఉండి మనల్ని ఏ విధంగా కాపాడుతున్న విధానాన్ని వివరించి కాడేట్స్‌లో స్ఫూర్తి నింపారు. ఎన్‌సీసీ తిప్పిరెడ్డి కొండారెడ్డి మాట్లాడుతూ.. డిసెంబర్ 4న ఎందుకు మనం ఈ నావికాదళ దినోత్సవం ఎందుకు జరుపుకోవాలి, భారతీయ నౌకాదళ పితగా ఛత్రపతి శివాజీ భోంస్లే నీ ఎందుకు పిలవాల్సి వచ్చింది క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో 2024 జూన్ 20 నుండి జూన్ 29 వరకు విద్యానగర్ లోని ఎన్‌బికేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన వార్షిక శిక్షణా తరగతులకు హాజరైన కాడేట్స్‌కు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. నౌకాదళ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, బొమ్మలు గీయటం పోటీలలో అసమాన ప్రతిభ కనబరిచిన కాడేట్స్ బి.దీక్షిత, పి.జ్ఞానశ్రీ, ఎం.ప్రణవికి ఎన్‌సీసీ అధికారి బహుమతులు ప్రధానం చేశారు.

# పుస్తకాలనుజీవిత నేస్తాలుగా చేసుకోండి.. ఎంఈఓ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని వెంగళరావు నగర్ నందు శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నతపాఠశాలలో తొమ్మిదవ తరగతి విద్యార్థులకు పరకాష్ రాష్ట్రీయ సర్వేక్షణ్-2024 భాగంగా నేషనల్ అచీవ్మెంట్ సర్వే భాగంగా 9వ తరగతి విద్యార్థులు 91 మందికి గాను ప్రణాళిక బద్ధంగా 30 మందిని ఎంపిక చేసి పరీక్షను బొగ్గుల. అనిత పర్యవేక్షణలో ఓ.రమేష్ బి.యిడి ట్రెని టీచర్ ఆధ్వర్యంలో జరుగుచున్న పరీక్ష సందర్భంగా కావలి ఎఈఓ బండి గోవిందయ్య పరీక్ష ప్రదేశం అక్కడ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం10 తరగతికి జరుగుతున్న 100 నిర్వహణ కార్యక్రమాలను 10ఎ, 10బి సెక్షన్ విద్యార్థులను పర్యవేక్షించారు. పని ఒత్తిడి లేకుండా ఇష్టంగా కష్టపడి ప్రశాంతంగా చదివితే ప్రతి ఒకరు మంచి ఫలితాలు సాధిస్తారని, పట్టుదలతో చదవాలని ఉపయోగం లేని విషయాలను వదలి పుస్తకాలతో జీవితాలను మార్పు చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించి అక్కడ ఎక్కడ కూడా అపరిశుద్ధత లేకుండా చూడాలని ఉపాధ్యాయులకు సూచన చేశారు. ఉపాధ్యాయుల హాజరు పట్టిని తనిఖీ చేసి పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్, ఐ.శ్రీనివాసులు బి.శాంతకుమారి, సిఆర్పి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఎడతెరిపిలేకుండా వర్షం

## డివిజన్‌లో 218.4మి.మీల వర్షపాతం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో, మండలంలో, డివిజన్‌లో బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ ప్రభావంతో ఆరురోజులుగా కురుస్తున్న వర్షం బుధవారం కూడా ఎడతెరిపిలేకుండా ముసురు పట్టి కొనసాగుతోంది. మంగళవారం పెద్దశబ్దాలతో ఉరుములు, అత్యంత కాంతివంతంగా మెరుపులు రావడంతో పట్టణం దద్ధరిల్లగా జనాలు భయాందోళనకు గురయ్యారు. బుధవారం కూడా పట్టణంలో కుండపోత వర్షం కురవగా రోడ్లపై మోకాటిలోతు నీరు ప్రవహించాయి. మరో రెండు రోజులు కూడా వర్షాలు కురుస్తాయన్న వాతావరణకేంద్ర హెచ్చరికలతో జనాలు ఆందోళనకు గురవుతున్నారు. అల్పపీడన ప్రభావంతో గతగురువారం తెల్లవారుఝాము నుండి వర్షాలు కురుస్తున్న విషయం విధితమే. కాగా బుధవారం కూడా ఆకాశం మేఘావృతమై ఏమాత్రం ఎడతెరిపి లేకుండా వర్షం కురవసాగింది. 6రోజులుగా ఆత్మకూరు డివిజన్‌లో వర్షాలు కురుస్తున్నాయి. ఆత్మకూరు, అనంతసాగరం మండలాల్లో ఖరీఫ్‌లో సాగుచేసిన వరిపైరు పంటదశలో ఉన్నందున తీవ్రనష్టం కలుగనుందని, వరినారుమళ్ళు దెబ్బతినేలా ఉన్నాయని, నాటినపొగాకు, పొగాకు నారుమళ్ళుకు కూడా కొంత నష్టంవాటిల్లే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. బుధవారం డివిజన్‌లోని ఆత్మకూరు మండలంలో 76.2మీ.మీలు, సంగం మండలంలో 26, అనంతసాగరం మండలంలో 0, చేజర్ల మండలంలో 22.2, కలువాయి మండలంలో 1.8, ఏఎస్‌పేట మండలంలో 40.4, మర్రిపాడు మండలంలో 10, ఉదయగిరి మండలంలో 11.6, సీతారామపురం మండలంలో 30.2మీ.మీల వర్షపాతం నమోదైంది. అల్పపీడనం, తుఫాన్, భారీవర్షాల హెచ్చరికలతో స్తానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని ముందుగానే స్పందించి అన్నిమండలాల్లో, ఆత్మకూరు పట్టణంలో అధికారులనందరినీ అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. పెన్నాపరీవాహక గ్రామాల్లో పర్యటించి పరిశీలించారు. అధికారులకు అన్నీ ముందస్తు జాగ్రత్తల సూచనలు చేశారు. అధికారులందరూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేశారు. లోతట్టుప్రాంతాలకు చెందిన వారిని అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధం చేశారు. భారీవర్షాల నేపద్యంలో ఆర్డీవోతోపాటు అన్ని మండలాల తహశిల్దార్లు, స్థానిక డిఎస్‌పి వేణుగోపాల్, సిఐ గంగాధరం, అందరు ఎస్‌ఐలు, అందరు తహశిల్దార్లు లోతట్టు, తీరప్రాంత గ్రామాల్లో పర్యటిస్తున్నారు. అందరూ అప్రమత్తంగా ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు.

## అంగన్వాడి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని బుధవారం చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారుని సౌజన్య ఆకస్మిక తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రంలోని పిల్లలతో మాట్లాడి అంగన్వాడీలో అందిస్తున్న పౌష్టికాహారం గూర్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాజరు పట్టినీ పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారంపై అంగన్వాడీ టీచర్ రాణిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. శాశ్వత అంగన్వాడి బిల్డింగ్ ఏర్పాటుకు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి త్వరలోనే బిల్డింగ్ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కే.సౌజన్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ తుఫాన్ రాణి, అంగన్వాడి సహాయకురాలు గున్న విజయ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ డీఏఏబి చైర్మన్ నిరంజన్ బాబు రెడ్డి పరామర్శ



**కోవూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మాజీ అగ్రి మిషన్ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా కృష్ణాజిల్లా, గుడివాడలోని వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించిన జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ అధ్యక్షులు దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ మావులూరు శ్రీనివాసులు రెడ్డి పారిశ్రామికవేత్తలు రూప్ కుమార్, పుచ్చలపల్లి వెంకటరమణారెడ్డి ఉన్నారు. అనంతరం పలు అంశాలపై నాయకులు చర్చించుకున్నారు.

## ఇనుప స్తంభాల సమస్యను పరిష్కరించండి



**కోవూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో కోవూరు గ్రామపంచాయతీ పరిధిలోని బూత్ నెంబర్ 135లో దొమ్మర పాలెం, సాయిబాబా మందిరం వీధి నందు కరెంటు ఇనుప స్తంభాలు ఉండడం వల్ల వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. ఏడి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఏడిఈ మధుసూదన్‌రెడ్డి, ఏఈ ముని రాజా, లైన్మెన్ సుధాకర్ వారి ఆధ్వర్యంలో ఈ సమస్యల్ని త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది వారి వెంట బూత్ కన్వీనర్ నాటకరాణి వెంకట్, సెక్షన్ ఇన్‌చార్జ్‌లు మన్నేపల్లి బాబు, మన్నేపల్లి రాజేష్, మన్నేపల్లి శంకర్, మన్నేపల్లి రమేష్, తదితరులు ఉన్నారు.

## దాడి కేసులో వ్యక్తి అరెస్టు

**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఇస్కపాలెం హరిజనవాడలో నివాసము ఉంటున్న ఇనమాల ప్రదీప్ అను, అతనికి అదే గ్రామానికి చెందిన ఎంబేటి దయాకర్ అను అతనికి ఉన్న పాత మనస్పర్థల వలన 16.11.2024న రాత్రి షుమారుగా 10గంటల సమయంలో ఇనమాల ప్రదీప్ కర్రతో ఎంబెటి దయాకర్‌పై దాడి చేసి కొట్టగా దయాకర్‌కు బలమైన రక్త గాయాలు అయినట్లు, దయాకర్ ఇచ్చిన రిపోర్టుపై టీపీ గూడూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దర్యాప్తు అనంతరం ముద్దాయి ఇనమాల ప్రదీప్‌ను బుధవారం ఉదయం ఇస్కపాలెం హరిజనవాడ దగ్గర ఎస్‌ఐ వీరేంద్రబాబు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలియజేశారు.

# నాణ్యమైన వైద్యాన్ని సద్వినియోగం చేసుకోండి : డాక్టర్



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి పెద్ద పీట వేసిందని ఈ అవకాశాన్ని కావలి నియోజకవర్గ ప్రాంతంలో నివసిస్తున్న పేద రోగులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కర్నాటి రోహిత్ తెలిపారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో కావలి నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు నూతనంగా నిర్మించిన ఓపి భవనాన్ని అన్ని సదుపాయాలు, సౌకర్యాలు ప్రజలకు ఉన్నాయని అలాగే నూతనంగా గతంలో లేని రక్త పరీక్షలకు, నిర్ధారణ పరీక్షలకు కావలసిన అన్నిపరికరాలు, ల్యాబ్ సౌకర్య సదుపాయాలు శాసనసభ్యులు ప్రభుత్వ ఉన్నత అధికారులతో మాట్లాడి సమ కూర్చడం జరిగిందని, ఏరియా వైద్యశాలలో రోగ నిర్ధారణ పరీక్షలకు పరికరాలు కొన్ని లేనందు వలన ప్రస్తుత ప్రభుత్వ అధికారంలోకి రాగానే శాసనసభ్యులు చొరవ తీసుకొని సమ కూర్చడం జరిగిందని, నాణ్యమైన వైద్యాన్ని రోగులకు అందించేందుకు కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి కృషి చేస్తున్నారని కార్పొరేట్ వైద్యశాల లకు వెళ్లకుండా కార్పొరేట్ వైద్యశాలకు దీటుగా కావలి ఏరియా వైద్యశాల డాక్టర్లు అందిస్తున్న ఉచిత సర్వీసును సద్వినియోగం చేసుకోవాలని రోగులకు సందేశాన్ని అందించారు. కావలి ఏరియా వైద్యశాలలో మంచి నైపుణ్యం గల డాక్టర్లు అనుభవిగ్గులు ప్రతి వైద్యంకు డాక్టర్లు ఉన్నారని పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మండలంలో వంటేరు జన్మదిన ఘనంగా వేడుకలు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలంలో మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులతో బ్రాహ్మణక్రాక లోని పార్టీ కార్యాలయం అంతా కోలాహాలంగా మారింది. బ్రాహ్మణ క్రాక పార్టీ కార్యాలయంలో నారాయణ ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తనకు హైస్కూల్ విద్యను అందజేసిన గురువులు ఎల్వి రాజు, చేజర్ల రమణారెడ్డి, లను ఘనంగా సత్కరించి పట్టు వస్త్రములు నగదును అందజేశారు. వంటేరు వేణుగోపాల్ రెడ్డి అభిమానులు భారీ గజమాల, శాలవాళతో ఒంటేరు దంపతులను ఒంటరి యువసేన ఘనంగా సత్కరించి, కేకును కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ఆయన విద్యను అభ్యసించిన బ్రాహ్మణక్రాక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దగ్గుమాటి మల్యాద్రి రెడ్డి, చిట్టాబత్తిన మస్తాన్ రెడ్డి, ఏడుకొండలు, మేకల శ్రీనాద్, జిలుమూడి వేణు గోపాల్ రెడ్డి, నందు గోపాల్ రెడ్డి, బ్రాహ్మణక్రాక సర్పంచి ఇండ్ల సుధాకర్, తల్లపనేని మధుబాబు నాయుడు, పూనూరు భాస్కర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వం బహుళప్రయోజనకరం : తుమ్మల



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీసభ్యత్వం స్వీకరించేవారికి బహుళ ప్రయోజనకరమని ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయం, దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఆత్మకూరులోని 19వ వార్డులో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా సాగుతుండగా పాల్గొని పర్యవేక్షించిన తుమ్మల చంద్రారెడ్డి పలువురికి పార్టీ సభ్యత్వ నమోదు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ.. క్రమంతప్పకుండా సభ్యత్వ నమోదు, సంస్థాగత ఎన్నికలు నిర్వమించేది తమ తెలుగుదేశం పార్టీయేనని పేర్కొన్నారు. తెలుగుదేశం సభ్యత్వం స్వీకరించేవారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాల్లో భాగస్వామ్యమయ్యే అవకాశం ఏర్పడుతుందని, దాంతోపాటు వారికి భరోసాగా భీమా సౌకర్యం ఉంటుందని చంద్రారెడ్డి పేర్కొన్నారు. అందువలనే అధికసంఖ్యలో జనాలు స్వచ్ఛందంగా తమ పార్టీలో చేరుతున్నారని తుమ్మల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుయువత మాజీ ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్, కౌన్సిలర్ గంధళ్ళ వేణు, టిడిపి నాయకులు కొప్పోలు చిన్నపురెడ్డి, షేక్ నాయబ్‌రసూల్, ఒంటేరు మల్లికార్జునయాదవ్, అనిల్, నాగూర్, గురుప్రసాద్, సోషల్‌మీడియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గండ్లవేడులో వ్యక్తి కాళ్ళకుచుట్టుకున్న కొండచిలువ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం గండ్లవేడులో బుధవారం ఒక కొండచిలువ నానా భీభత్సం సష్టించింది. చెట్లలో ఉన్న ఒక పెద్ద కొండ చిలువ ఆదారిన వెళుతున్న ఓ వ్యక్తి కాళ్ళ కు చుట్టుకుంది. దాంతో బెంబేలెత్తిన ఆ వ్యక్తి పెద్దగా కేకలు వేయడంతో ఇరుగుపొరుగున ఉన్న గ్రామస్థులు పరుగుపరుగున వచ్చి నానా ప్రయాసతో ఆ కొండచిలువను రాళ్ళతో, కర్ర లతో కొట్టిచంపారు. దాంతో ఆ వ్యక్తి ఊపిరి పీల్చుకున్నాడు. కొండచిలువ ఉదంతం గ్రామం లో అందరినీ భయాందోళనకు గురిచేసింది. ఎట్ట కేలకు కొండచిలువను చంపడంతో ఆ వ్యక్తి సుర క్షితంగా బయటపడ్డాడు. కొండచిలువ హల్‌చల్ చేయడం ఆప్రాంతంలో సంచలనమైంది.



# డీఎస్పీ, సీఐలకు సత్కారం : బీజేపీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు డీఎస్పీ కె.వేణుగోపాల్, సీఐ జి.గంగాధర్‌లను బుధవారం నియోజకవర్గ బీజేపీ అధ్యక్షుడు కంది మల్లి కార్జునరెడ్డి ఘనంగా సన్మానించారు. ఇటీవలనే ఆత్మకూరు డీఎస్పీగా వేణుగోపాల్, సీఐగా గంగాధర్‌లు బాధ్యతలు స్వీకరించారు. వారిని మల్లి కార్జునరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి వారిని అభినందించారు. వారి విధులనిర్వహణలో తమ వంతుగా సంపూర్ణసహకారమందిస్తామని మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు.

# ఆర్డీఓకు సమస్యలు వివరించిన ఏవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ వసతిగృహాల సమస్యలు గురించి బుధవారం స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావనికి ఆంధ్రవిద్యార్థిసంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లవరపు అశోక్‌రెడ్డి వివరించారు. హాస్టళ్ళలో పలు సమస్యలు ఉన్నాయని, విద్యార్థులు తీవ్ర అసౌకార్యనికి, ఇబ్బందులకు గురవుతున్నారని అశోక్‌రెడ్డి వివరించారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని అశోక్‌రెడ్డి ఆర్డీవోను కోరారు. ఈ కార్యక్రమంలో ఏవీఎస్ నాయకులు వినయ్, కళ్యాణ్, చందు, వినయ్, ప్రశాంత్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైనవారు గృహాల కోసం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి : ఎంపీడీఓ పి.ఐజాక్‌ప్రవీణ్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అర్హులైనవారందరికీ ప్రభుత్వం నూతనంగా పక్కాగృహాలను మంజూరు చేస్తుందని ఆత్మకూరు ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మండలంలోని దేపూరు ఎస్టీకాలనీని సందర్శించారు. కాలనీవాసులతో మాట్లాడారు. కాలనీలో పరిస్థితులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండివో ఐజాక్‌ప్రవీణ్ మాట్లాడుతూ.. ఇల్లులేని అర్హులైన గిరిజనులందరూ తమ సచివాలయంలో పిఎంఐవై2.0 రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిన విదానం గురించి ఎండివో వివరించారు. అందరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వర్షాల్లో సీజనల్‌వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని ఐజాక్‌ప్రవీణ్ సూచించారు. వర్షాకాలం కాచిచల్లార్చిన నీటిని త్రాగాలని కూడా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల హౌసింగ్ ఎఈ శరత్చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నువ్వురుపాడులో పొలంపిలుస్తోంది



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం నువ్వురుపాడులో మంగళవారం మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించగా స్తానిక వ్యవసాయ సహాయ సంచాలకులు వి.దేవసేనమ్మ పాల్గొని ప్రసంగించారు. ప్రస్థుతం కురుస్తున్న వర్షాలకు రైతులు తమ పొలాల్లో నిలిచిఉన్న నీటిని వెంటనే తీసివేయాలని, ఒక సెంటు నారుమడికి 1కిలోగ్రాము వంతున యూరియా, పొటాష్ వేసుకోవాలని దేవసేనమ్మ పేర్కొన్నారు. నీటినిపూర్తిగా తీసివేసిన అనంతరం యేరియా,పోటాష్ వేసుకోవాలన్నారు. వర్షాలు తగ్గినతరువాత కాండంకుళ్ళు సోకే అవకాశం ఉన్నందున ఒక్కలీటరు నీటిలో ఒకగ్రాము కార్బండిజమ్ కలిపి పిచికారి చేయాలని దేవ సేనమ్మ సూచించారు. మండల వ్యవసాయాధి కారి కిషోర్‌బాబు మాట్లాడుతూ.. అకాలవర్షాల లాంటి ప్రకృతివైపరీత్యాల వలన పంట దిగుబడి తగ్గకుండా రైతులు సాగుచేసిన పంటకు భీమా చేసుకోవాలని రైతులకు సూచించారు. ప్రస్థుత రబీ 2024-25 సీజన్ పంటలభీమాపథకం క్రింద రైతులు ఒక్క ఎకరం వరిపంటకు 168 రూపాయల ప్రీమియం చెల్లించి భీమా చేసుకో వడం వలన 42వేల రూపాయల భీమామొత్తం పొందవచ్చన్నారు. శనగ సాగుచేస్తున్న రైతులు ఎకరానికి 56రూపాయల ప్రీమియం చెల్లించి భీమా చేసుకుంటే 28వేల రూపాయల భీమా మొత్తం పొందే అవకాశం ఉంటుందని కిషోర్‌బాబు పేర్కొన్నారు. రైతులు పంటల సాగు యాజమాన్యం, ఎరువుల వినియోగం, సస్యరక్షణ తదితర అంశాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో విఏఏ కె.శ్రీప్రవల్లిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందనలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాల విద్యార ఆచార్య ఎన్డీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వ హించిన అంతర్ కళాశాలల క్రీడలు, సాంస్కృతిక, సాహి త్యంలో ప్రతిభ చూపి బహుమతులు సాధించిన విద్యార్థు లను కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జీ.కృష్ణారెడ్డి అధ్యాపకులతో కలిసి బుధవారం అభినందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి విశ్వవిద్యాలయం పరిధిలోని తిరుపతి, బాపట్ల, వైరా కళాశాలల్లో నిర్వహించిన ఆయా పోటీల్లో కళాశాలకు చెందిన రెండు, మూడవ సంవత్సరం చదివే విద్యార్థులు పాల్గొని ఆయా పోటీల్లో తమ ప్రతిభ చాటారన్నారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్ర మంలో అధ్యాపకులు గోపికృష్ణ సునీత, రమేష్, దుర్గాప్రసాద్, కిషన్దేజ, రమణ, కమలప్రియ, మనోజ్, శోభ, మాధవి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఆధార్




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లా ఐటీడీఏ ఆధ్వర్యంలో నడుపు తున్న కలెక్టర్ కార్యాలయంలో ఉన్న ఆధార్ నమోదు కేంద్రంలో బుధ వారం ఉచితంగా ఎస్సీ, ఎస్టీలకు ఆధార్, ఉచితంగా ఆధార్ తీయడం జరిగింది. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న ఆధార్ కేంద్రానికి ఎస్సీ, ఎస్టీలు వచ్చి ఆధార్‌ని తీపించుకోవాల్సిందిగా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న ఆధార్ సెంటర్ ఆపరేటర్ సల్మాన్ తెలిపారు. ఈ అవకాశం జిల్లా లోని, ఎస్సీ, ఎస్టీలు ఉపయోగించుకోవాలని సల్మాన్ తెలిపారు.

## ఊటుకూరులో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపపురం మండలంలోని ఊటుకూరు గ్రామంలోపొలం పిలుస్తుంది ప్రోగ్రాం నిర్వహించారు. ముఖ్యంగా పంట భీమాపై అవగాహన కలిగించారు. వరి పంటలో ఎకరాకి 168 రూపాయలతో ఇన్సూరెన్స్ చేసుకుంటే 48000 రూపాయలు ఎకరాకి భీమా వర్తిస్తుందని తెలియజేశారు. అలానే మినుము పంటకి 38రూపాయలు చెల్లిస్తే ఎకరంకి 19000 రూపాయల భీమా పెసరకి 36రూపాయలు చెల్లిస్తే 16000 రూపాయల భీమా వర్తిస్తుందని తెలియచేయడం అలానే వరిపంటలో వచ్చు వివిధ రకాల తెగుళ్ళు గురించి చీడ పీడలు వాటి నివారణ చర్యలు గురించి రైతులతో చర్చించి పలు రకాల పంటలపై సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సైదాపురం మండల వ్యవసాయ అధికారి హైమావతి గ్రామ పెద్దలు రైతులు, ఇతరులు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో ఏరోసోల్ సైన్స్ అండ్ టెక్నాలజీలో ఎమర్జింగ్ ట్రెండ్స్ వర్క్‌షాప్




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో 'ఏరోసోల్ సైన్స్ అండ్ టెక్నాలజీలో ఎమర్జింగ్ ట్రెండ్స్' పై ఒక రోజు వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయ భాస్కర రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. ఏరోసోల్ సైన్స్ అనేది సమకాలీన పరిశోధనలో కీలక విభాగంగా మారింది. వాతావరణ మార్పులు, ఆరోగ్య పరిరక్షణ, పరిశ్రమల అభివృద్ధి వంటి అంశాల్లో దీని పాత్ర చాలా ప్రాముఖ్యతగలది. ఇలాంటి వర్క్‌షాప్‌లు పరిశోధకులు విద్యార్థులకు కొత్త అవకాశాలు అందించడంలో తోడ్పడ తాయి' అని తెలిపారు. అనతరం విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ.. ఏరోసోల్స్ అనేవి భవిష్యత్ సవాళ్లను ఎదుర్కోవడంలో ముఖ్యమైన శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం. ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యా ర్థులు, పరిశోధకులు తాజా పరిశోధన, ప్రాయోగిక పరిజ్ఞానంపై అవగాహన పొందారు" అని అభిప్రాయ పడ్డారు. ఈ వర్క్‌షాప్‌లో ప్రఖ్యాత నిపుణులు తమ విలువైన ప్రసంగాలు, పరిశోధన అనుభవాలను పంచు కున్నారు. డాక్టర్ ఎం.వెంకటరత్నం 'ఇంట్రడక్షన్ టూ అట్మోసఫెరిక్ వెథెర్ అండ్ క్లైమేట్' అనే అంశంపై మాట్లాడుతూ.. వాతావరణశాస్త్రం, వాతావరణ మార్పు లు, వాటి ప్రభావాలను అర్థం చేసుకోవడం ఎట్లా ముఖ్యమో వివరించారు. వాతావరణం, వాతావరణ మార్పులను విశ్లేషించడంలో ఏరోసోల్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. వాతావరణ పరిస్థితుల మార్పుల ఆధారంగా ఏర్పడే పరిణామాలు, వాటి ప్రభావాలను వివరించి, ఆధునిక టెక్నాలజీ వినియోగంతో వాతావ రణాన్ని విశ్లేషించగలిగే అవకాశాలను గుర్తు చేశారు. ఈ వాతావరణ అంశాలు విద్యార్థులు, పరిశోధకులు గ్లోబల్ సమస్యలను అర్థం చేసుకోవడానికి సహాయ పడతాయని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ వి.రవికిరణ్ "అట్మోసఫెరిక్ ఏరోసోల్స్ ఇన్ వెథెర్ అండ్ క్లైమేట్' అనే అంశంపై మాట్లాడుతూ.. వాతావరణంలో ఏరోసోల్స్ కీలక పాత్ర గురించి వివరించారు. ఏరోసోల్స్ వాతా వరణ తారతమ్యాలు, మేఘాల ఏర్పాట్లు, గ్లోబల్ వర్మ సంచరణ (గ్లోబల్ హీట్ సర్క్యులేషన్) పై ప్రభావం చూపుతాయన్నారు. ఈ ఘన కణాలు, ద్రవపు బిందు వులు ఎలా వాతావరణశాస్త్రంలో మార్పులను కలిగి స్తాయో ప్రాక్టికల్ ఉదాహరణలతో వివరించారు. క్లైమేట్ మోడలింగ్, వాతావరణ అంచనాల్లో ఏరోసోల్స్ డేటా యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పరిశోధకులు వాతావరణ పరిస్థితులపై మరింత లోతైన అధ్యయనం చేయాలంటే, ఆధునిక టెక్నాలజీ వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు. డాక్టర్ చైతన్య డి.జైన్ "అండర్స్టాండింగ్ అట్మోసఫెరిక్ కెమిస్ట్రీ అండ్ పొల్యూ షన్ సైంటిఫిక్ ఫౌండేషన్స్ ఛాలెంజస్ అండ్ స్ట్రాటెజిస్ ఫర్ మెటిగాషన్' అనే అంశంపై ప్రసంగిస్తూ, వాతా వరణ రసాయన శాస్త్రం, కాలుష్యంపై విలువైన సమా చారం అందించారు. వాతావరణంలో రసాయనిక కర్మాలు, వాటి ప్రభావాలు గురించి వివరించారు. కాలుష్య కణాలు, వాటి ఉత్పత్తి, గాలి నాణ్యతపై వాటి ప్రభావాలు, దీర్ఘకాలిక ప్రభావాలను ఆయన వివరిం చారు. కాలుష్య నియంత్రణకు అవసరమైన శాస్త్రీయ పునాదులు, ఆవిష్కరణల యొక్క ప్రాముఖ్యతను పంచు కున్నారు. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి సమర్థ వంతమైన వ్యూహాలు, పరికరాలు, వాటి అమలుకు సంబంధించిన సవాళ్లను ప్రస్తావించారు. సమగ్ర మాని టరింగ్, మోడలింగ్ విధానాల ద్వారా వాతావరణ నాణ్యత మెరుగుపరచడం చాలా ముఖ్యమని ఆయన ఉద్ఘాటించారు. చివరగా డాక్టర్ బిఎల్. మాధవన్ "అట్మోసఫెరిక్ రేడియేషన్ అండ్ ఎర్త్ ఎనర్జీ బాలన్స్' అనే అంశంపై మాట్లాడుతూ.. భూమిపై నిశ్చితమైన శక్తి సమతుల్యతకు వాతావరణ కిరణాల ప్రాముఖ్యతను వివ రించారు. భూమికి అందే సౌర కిరణాలు, వాటి ఉపరి తలాన్ని తాకిన తరువాత జరిగే వికిరణ ప్రక్రియలను ఆయన వివరించారు. వాతావరణంలోని ఏరోసోల్స్, ఇతర గ్యాస్ మిశ్రమాలు, కిరణ ఉత్పత్తిని ఎలా ప్రభా వితం చేస్తాయో ప్రాక్టికల్ ఉదాహరణలతో వివరిం చారు. గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పులకు సంబంధించిన శక్తి సమతుల్యానికి కిరణాల ప్రాము ఖ్యతను పంచుకున్నారు. భూమిపై ఉష్ణోగ్రతలను ప్రభా వితం చేసే పద్ధతులపై, ముఖ్యంగా 'కిరణ శీతలీకరణ, తాపన ప్రభావాల"ను వివరించి, వాతావరణ కృత్రిమ మోడల్స్ తయారీపై దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్.విజయ, డాక్టర్ ఏ.శివశం కర్, డాక్టర్ ఎన్ఓ గోపాల్, డాక్టర్ వై.విజయ, డాక్టర్ టి.త్రివేణి, డాక్టర్ జి.విజయ లక్ష్మి, డాక్టర్ ఆర్‌వీఎస్‌ఎస్ నాగభూషణ రావు, డాక్టర్ సిహెచ్ ప్రసూనా, అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వరి పంట వర్షార్పణం

**పిల్లి వాగు ఆక్రమణలు తొలగించండి..**

**ఆక్రమణలతో నీట మునిగిన వరినాట్లు...**



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలం బ్రాహ్మణ క్రాకలోని పిల్లి వాగు ఆక్రమణలు వల్ల వరినాట్లు నీట మునిగి భారీగా నష్టపోయామని సంబంధిత అధికారులు ఆక్రమణలు తొలగించాలని బ్రాహ్మణ క్రాక రైతులు కోరారు. బ్రాహ్మణ కాక నాయుడు చెరువు, పేరప నాయుడు చెరువుల కలుజులు ఈ వాగు గుండ ప్రవహించాల్సి ఉంది. అయితే ఈ పిల్లి వాగు పక్కన కొంతమంది రైతులు ఆక్రమణలు చేయడంతో వాగు కుంచించుకుపోయింది. దీంతో దాదాపు 300ఎకరాల వరి నాట్లు నీట మునిగిపోగా మరో 300ఎకరాల నారుమడులు నీటిలో మునిగిపోయాయి. పొలాలన్నీ చెరువులను తలపిస్తున్నాయి. గత పది సంవత్సరాల క్రితం వాగు ఆక్రమణలకు గురై ఉంది. అప్పటినుంచి ప్రతి ఏడాది వర్షాలు ఎక్కువైన సమయంలో ఈ వాగు పరిధిలోని రైతులకు చెందిన పంట పొలాలు పూర్తిగా దెబ్బతింటున్నాయి. ప్రతి ఏడాది పంటలు సాగు చేస్తున్న తమకు నష్టం వాటిల్లుతుందని రైతుల ఆవేదన చెందుతున్నారు. గతంలో ఎన్నోసార్లు వాగు ఆక్రమణలను తొలగించాలని రెవెన్యూ అధికారులకు మొరపెట్టు కున్నా ఫలితం కనిపించడం లేదు. అలాగే ఇరిగేషన్ అధికారులకు గతంలో వాగు విస్తీర్ణం ఎంత ఉందో సర్వే చేయించి ఆక్రమణలను తొలగించి వాగును తొవ్వించాలని కోరినా వారు పట్టించుకున్న దాఖలాలు లేవని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వాగు ఆక్రమణలు తొలగించి వాగును గతంలో ఉన్న మాదిరిగా చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు నీట మునిగిన పొలాలను పరిశీలించి వాస్తవాలు తెలుసుకొని రైతులకు అండగా నిలవాలని వారు కోరుతున్నారు. అలాగే వ్యవసాయ శాఖ సిబ్బంది. నీట మునిగిన పొలాలను పరిశీలించి ప్రభుత్వ సాయం అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా బాదిత రైతులు నీట మునిగిన పొలాల వద్ద తమ గోడు వెల్లబుచ్చుకున్నారు. నీట మునిగిన పొలాలను పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

# భారత నావికా దళ దినోత్సవం సందర్భంగా పండ్లు పంపిణీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** 'భారత నావికాదళ దినోత్సవం' సందర్భంగా 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్‌సీసీ నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ అండ్ కమాండింగ్ ఆఫీసర్ గణేష్ గొదన్గవే ఆదేశాల మేరకు ఎన్‌సీసీ సెకండ్ ఆఫీసర్ గుండాల నరేంద్రబాబు ఆధ్వర్యంలో కేఎన్ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల నుంచి ప్రభుత్వ ప్రసూతి చిన్నపిల్లల ఆసుపత్రి వార్డు వరకు ఎన్‌సీసీ కేడేట్లు ర్యాలీగా బయలుదేరి నెల్లూరు ప్రభుత్వ ప్రధాన వైద్య శాల చిన్న పిల్లల వార్డు నందు పెషేంట్లకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుండాల నరేంద్రబాబు మాట్లాడుతూ.. 1971వ సంవత్సరం డిసెంబర్ 4వ తేదీన భారత్ పాకిస్తాన్ మధ్య యుద్ధం సంభవించిందని పాకిస్తాన్లోని ప్రధాన ఓడరేవైన కరాచీపై భారత్ నౌకాదళం మెరుపు దాడి చేసి వారి ఆయుధ సామగ్రిని ధ్వంసం చేసిందని దీనితో పాకిస్తాన్ ఓటమిని అంగీకరించిందని అప్పటినుంచి ప్రతి సంవత్సరం డిసెంబర్ 4వ తేదీన దేశవ్యాప్తంగా అత్యంత ఘనంగా భారత నౌకాదళ దినోత్సవం అని ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎంతో ఘనంగా నిర్వహిస్తారని, విశాఖపట్నంలో నావికా విన్యాసాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తారని ఈ యుద్ధంలో అమరులైనటువంటి సైనికులకు ఘనంగా నివాళులర్పిస్తారని దేశ రక్షణలో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి అమరులైన సైనికులకు ప్రతి ఒక్కరూ ఘనంగా నివాళులు అర్పించాలని వారి కుటుంబాలకు తమ మద్దతుగా ప్రజలందరూ నిలవాలన్నారు. ఎన్‌సీసీ క్యాడేట్లు బాల్యం నుంచే సామాజిక సేవా కార్యక్రమాలలో విరివిగా పాల్గొని తమ వంతు సామాజిక బాధ్యతగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టేలా కృషి చేయాలన్నారు.

# తెలుగుదేశంలో చేరిన వైసీపీ కౌన్సిలర్లు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 1,2వార్డుల కౌన్సిలర్లు మొలబంటి రాజశేఖర్ (వైసిపి), దగ్గమాటి శివకోటారెడ్డి (ఇండిపెండెంట్) లు బుధవారం స్తానిక తెలుగుదేశం నాయకుల సమక్షంలో టిడిపి తీర్థం స్వీకరించారు. మొలబంటి రాజశేఖర్ వైసిపి తరపున కౌన్సిలర్‌గా గెలుపొందినవారు కాగా దగ్గుమాటి శివకోటారెడ్డి ఇండిపెండెంట్‌గా గెలిచి వైసిపిలోనే కొనసాగుతుండేవారు. వారు స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో స్థానిక టిడిపి పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. తెలుగుదేశం ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల తాము ఆకర్షితులమైన తెలుగుదేశంలో చేరామని రాజశేఖర్, శివకోటారెడ్డిలు పేర్కొన్నారు. పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి మాట్లాడుతూ.. ఆత్మకూరు మున్సిపాలిటీలో ఇంకా భారీ టిడిపి చేరికలున్నాయన్నారు. తమ పార్టీ విధానాలపట్ల ఆకర్షితులై పలువురు టిడిపిలో చేరేందుకు సంసిద్ధంగా ఉన్నారని తుమ్మల పేర్కొన్నారు. రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి, ఆత్మకూరు అభివృద్ధిప్రదాత ఆనం రామనారాయణరెడ్డి సాధిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల పలువురు పార్టీలో చేరేందుకు ఉత్సాహంగా సన్నాహాల్లో ఉన్నారని చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, షేక్ గౌస్ బాషా, కొప్పోలు రమాదేవి, మాదాల శ్రీనివాసులు నాయుడు, గంధళ్ళ వేణు, జిల్లా తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, టిడిపి నాయకులు కొప్పోలు చిన్నపురెడ్డి, తోడేటి వెంకటయ్య యాదవ్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామికి పుష్పాభిషేకం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** స్థానిక వేదయపాలెంలో వేంచేసియున్న వేద శాస్త్ర స్వామిఅయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్పస్వామి వారికి కేరళ సాంప్రదాయ కార్తీకమాస మండల పూజలు బుధవారం ఘనంగా జరిగాయి. అయ్యప్ప దేవస్థానం అంతటా పుష్పాలంకరణ సర్వాంగ సుందరంగా చేశారు. మండల పూజలలో భాగంగా ఉదయం పాలా భిషేకం, మహాగణపతి హెూమం, ఉషపూజ, నవకాభిషేకం, అయ్యప్పకు పుష్పాభిషేకం, ఉచ్ఛపూజ, శ్రీ వేలి ఉత్సవం, సాయంత్రం మహాదీపా రాధన, భగవతి సేవా, అత్తాళ్ళ పూజ, శ్రీ వేలీ ఉత్సవం, పడి కర్పూరం, హరివరాసనం, కార్యక్రమాలు కేరళ తంత్రులచే ఘనంగా జరిగాయి. మండల పూజ అనంతరం మధ్యాహ్నం అయ్యప్ప స్వాములకు,భక్తులకు అన్నదాన కార్యక్రమం చేసినారు. సాయంత్రం అయ్యప్ప స్వాములకు రాత్రి బిక్ష కార్యక్రమమునకు ఉభయకర్తలుగా హరిహర హేచరీస్ అధినేతలు కత్తి మోహన్రావు విజయలక్ష్మి దంపతులు, టాలీవుడ్ నటుడు భరత్ కాంత్, కుమారి లక్ష్మీదుర్గ, కత్తి వెంకటేశ్వర్లు రాజేశ్వరి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గూడల శేషగిరి రావు, కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య, కేజీ శంకర్, కత్తి మోహన్ రావు, గడ్డం విజయకుమార్, పావళ్ళ ప్రసాదు పలువురు అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# డ్రైవర్ నిర్లక్ష్యం.. అదుపుతప్పిన ఆర్టీసీ బస్సు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలంలోని బ్రాహ్మణక్రాక అగ్ర హారం గిరిజన కాలనీ వద్ద తృతిలో తప్పిన పెను ప్రమాదం వేములపాడు నుంచి కావలి వైపుకు వస్తున్న ఏపీ.21.జెడ్.0388 ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో టిప్పర్‌ను క్రాస్ చేస్తూ రాంగ్ రూట్లో వెళ్లి నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడంతో ఆర్టీసీ బస్సు అదుపు తప్పింది. ఎటువంటి ప్రాణపాయం లేకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఆ సమయంలో బస్సులో ఉన్న దాదాపు 30 మంది ప్రయాణికులు భయ బ్రాంతులకు గురయ్యారు. బస్సు కాలువలోకి దిగడంతో అక్కడ కొంతసేపు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకో పోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# భారీగా రేషన్ బియ్యం పట్టివేత

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో వెంకయ్యగారిపాలెం బైపాస్ రోడ్‌లో కావలి తాసిల్దార్ శ్రావణ్ కుమార్ కు అందిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి బైపాస్ రోడ్లో వెళ్తున్న లారీని ఆపి తనిఖీలు నిర్వహించగా తెల్ల బస్తాల్లో నింపి ఉన్న వాటిని పరిశీలించగా అవి రేషన్ బియ్యంగా అనుమానంతో లారీని పోలీసుల సహాయంతో కావలి మండల రెవెన్యూ ఆఫీసుకి తరలించారు. అవి పరిశీలనగా పరీక్షించగా రేషన్ బియ్యం గుర్తించారు. 136 బస్తాలలో నింపి ఉండడం లారీని లారీని లారీలో ఉన్న రేషన్ బియ్యాన్ని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కావలి తాసిల్దార్ మాట్లాడుతూ.. అనుమానాస్పదంతో ఉన్న లారీ నెంబర్ ఏపీ.26.టీఎఫ్.3663 డ్రైవర్ బాలయ్య ని ప్రశ్నించగా పొంత తన లేని సమాధానం చెప్పుడు చెప్పడంతో అనుమానం వచ్చి తనిఖీలు నిర్వహించగా అవి రేషన్ బియ్యం అని తేలడంతో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే రేషన్ బియ్యం పట్టుకున్న లారీని విడిపించితే పారితోష్కం ఇస్తామని అనేక ఒత్తిళ్లు వచ్చాయని ఎక్కడ కూడా ఒత్తిళ్లకు లొంగకుండా నీతి నిజాయితీగా ప్రభుత్వం కొరకు పని చేయడమే లక్ష్యమని తెలిపారు. రేషన్ బియ్యాన్ని ఎమ్మెస్ఓ స్టాక్ పాయింట్‌కి అప్పగించినట్లు తెలిపారు.